క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అయిజ: నాణ్యమైన విద్యుత్ సరఫరాను నిరంతరాయం అందించేందుకు చేపట్టిన మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం అయిజ, వడ్డేపల్లి, రాజోళి మండలాల్లో కొన్ని గ్రామాలకు ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ గోవింద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వెంకటాపురం ఫీడర్ విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు వెంకటాపురం సబ్ స్టేషన్ పరిధిలోని పర్దిపురం, కిష్టాపురం, కురవపల్లి, యాపదిన్నె, గుడిదొడ్డి గ్రామాలతో పాటు ఉప్పల సబ్‌స్టేషన్ పరిధిలోని ఉప్పల, ఉప్పల క్యాంపు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామంతో పాటు రాజోళి మండలంలోని పచ్చర్ల, మాన్‌దొడ్డి, పెద్ద ధన్వాడ, నసనూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

కేజీబీవీ పరిశీలన



కేటీదొడ్డి: మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు పరిశీలించారు. పాఠశాల తరగతి గదులు, అక్కడ ఉన్న వసతులను ఎస్‌ఓ పద్మావతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు టీచర్ గోవింద్, యుగంధర్, నసీరుద్దీన్ ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

ధరూరు: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 27న నిర్వహించే దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకన్న కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

'రక్తహీనతను దూరం చేద్దాం'



గట్టు: సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా కిశోర బాలికల్లో రక్తహీనత దూరం అవుతుందని మల్దకల్ ప్రాజెక్టు ఇన్‌చార్జ్ సీడీపీఓ నాగరాణి సూచించారు. గురువారం బోయలగూడెంలో పోషణమాసంలో భాగంగా కిశోరబాలికలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తమ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ప్రతి రోజూ తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఐలమ్మ, ఏకలవ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి



అయిజ: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ, ఏకలవ్య విగ్రహాల ఏర్పాటుకు మున్సిపాలిటీని ప్రధాన సర్కిల్‌లో స్థలం కేటాయించాలని పట్టణ రజక సంఘం సభ్యులు, మైలోని గద్ద ఏకలవ్య సంఘం సభ్యులు కోరారు. ఈసందర్భంగా గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ కమిషనర్ అశోక్‌రెడ్డికి వేదువేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ రజక సంఘం సభ్యులు మదుసూదన్, రవి, నాగరాజు, పరుశరాం, అంజి, ఈష, మధు, ఏకలవ్య సంఘం సభ్యులు వీరేష్, కిష్టన్న, పరశురాం, నరసింహులు, పృధ్వీరాజ్, ఉరుకుందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అయిజలో..



గద్వాలలో కాంగ్రెస్ నాయకులు

పోరాట యోధురాలు ఐలమ్మ



గద్వాలలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీలు, సంఘాల నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అధికారులు, రజక సంఘం నాయకులు, ప్రజా సంఘాలు, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు ఘనంగా నివాళులర్పించారు.



ఉండవెల్లిలో..

■ గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో, నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్, మధుసూదన్ బాబు, వెంకట్రామిరెడ్డి, ఇసాక్, కృష్ణారెడ్డి, లక్ష్మణ్, ఆనంద్‌గౌడ్, బుచ్చిబాబు, రంగస్వామి, విష్ణు, చిన్న రాముడు తదితరులు ఉన్నారు.

■ గద్వాల మండలంలోని బీరెల్లిలో నాయకులు రెడ్డి, తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, దర్శిల్లి, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

■ గట్టు మండలంలోని బోయలగూడెంలో గ్రామస్తులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, వీరేష్‌గౌడ్, ఖాసీం, తిమ్మప్ప, వాల్మీకి నాగరాజు, కుర్వ వీరేష్, నర్సప్ప, జగదీష్ పాల్గొన్నారు.

■ అయిజ మండల కేంద్రంలో వివిధ సంఘాలు, పార్టీల నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ పట్టణంలో గురువారం నాయకులు అమరవీరుల స్తూపం వద్ద, డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి, ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ అలంపూర్‌లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాగమల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శరత్, కార్యదర్శి సత్యుడు బంగారు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

■ రాజోళి మండల కేంద్రంలో కేవీపీఎస్ నాయకుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

■ ఉండవెల్లి మండల కేంద్రంలో సీపీఎం నాయకులు ఐలమ్మ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మద్దిలేటి, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శేషన్‌గౌడ్, హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

■ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్పర్సన్ సరోజమ్మ, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణారెడ్డి, బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య, రామకృష్ణ, పరశురాముడు, సింగోటం, చాకలి వెంకటన్న తదితరులు ఉన్నారు.

■ మల్దకల్ మండల కేంద్రంతో పాటు పాల్వాయిలో బీజేపీ నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు, వెంకటేశ్వర్



శాంతినగర్‌లో..



బోయలగూడెంలో..

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

మల్దకల్: 'నో సీపీఎస్– నో యూపీఎస్ ఓన్లీ ఓపీఎస్' అని సీపీఎస్ యూనియన్ గద్వాల జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని అమరవాయి జెడ్పీహెచ్‌ఎస్‌లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానం రద్దు చేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్‌ఎం నరేష్, ఎస్టీయూ జిల్లా కార్యదర్శి పులిపాటి లక్ష్మణ్, పీఆర్టీయూ ఆంజనేయులు, సీపీఎస్ జిల్లా కార్యదర్శులు అంజి, రాఘవేంద్ర, నాగరాజు, మురళీధర్‌రెడ్డి, కాంతన్న, మల్లేష్, నల్లన్న, సీతారామయుడు, రాఘవులు, సుందర్‌రాజు, యదేశ్వర దేవి, లక్ష్మీదేవి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

ముంపు మనకు.. లబ్ధి పక్క రాష్ట్రానికా?



గట్టు లిఫ్టును పరిశీలిస్తున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు

గట్టు: కేటీదొడ్డి మండలాన్ని ముంచి.. పక్క రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ రంజిత్‌కుమార్ ప్రశ్నించారు. బుధవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లికృష్ణారావు గట్టు లిఫ్టును సందర్శించిన నేపథ్యంలో గురువారం నడిగడ్డ హక్కుల నేతలు గట్టు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ గట్టు లిఫ్టు దశాబ్దాల కల అని, ఎన్నో ఏళ్లుగా ఈ పథకం కోసం ఈ ప్రాంతవాసులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. గట్టు లిఫ్టు సామర్థ్యాన్ని పెంచి, కర్ణాటకకు నీళ్లు ఇవ్వడం సరైంది కాదని సూచించారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు గట్టు లిఫ్టును పూర్తి చేయలేదని, మళ్లీ ఈ కొత్త ప్రభుత్వంలో గతంలో ఉన్న నాయకులే ఉన్నారని, ఇప్పుడు కొత్త నాటకానికి తెరలేపినట్లు ఆరోపించారు. 1.5 టీఎంసీ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టును 15 టీఎంసీ సామర్థ్యంతో కర్ణాటకలో లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. గట్టు లిఫ్టు సామర్థ్యం పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పునరాలోచించుకోవాలని, లేని పక్షంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రంగస్వామి, విష్ణు, బలరాం, వెంకట్రాములు, విజయ్, గజేంద్ర, నర్సింహ, జమ్మన్న, రఘుపతి, వీరన్న, సామేలు, ఆంజనేయులు, మహ్మద్‌పాష, రామాంజనేయులు, మల్దకల్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల అభ్యున్నతికి కృషి

శాంతినగర్: వడ్డేపల్లి మండల రజక సంఘం నూతన కమిటీని ఆ సంఘం నాయకులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బందన్న, ఉపాధ్యక్షుడిగా రామారావు, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, సహాయ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా శ్రీరాములు, సభ్యులుగా రాఘవేంద్ర, కిట్టు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ రజకుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకట్రాముడు, తిప్పన్న, అమర్, రాంబాబు, శివన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ధరూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈఓ రవీంద్రబాబు అన్నారు. గురువారం ఆయన మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, తదితర రిజిస్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళలతో మాట్లాడుతూ.. మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులు రోగాల బారిన పడకుండా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కుని ఆహారం తీసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించారు. హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు గోరీశంకర్‌కు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ ఆజంపాష తదితరులు ఉన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంఈఓ రవీంద్రబాబు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



గద్వాలలోని తెలంగాణ చౌరస్తాలో చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది



ఓబులోనిపల్లిలో..

గద్వాల రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతామని మున్సిపల్ కమిషనర్ దశరథం అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం గద్వాల మండలంలోని జమ్మిచేడు, తెలంగాణ చౌరస్తాలోని పిచ్చి మొక్కలను తొలగించారు. అదేవిధంగా 13వ వార్డులో తడి, పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పించారు.

ధరూరు: మండలంలోని ఓబులోనిపల్లిలో పంచాయతీ కార్మికులు, గ్రామస్తులు రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వసంత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గ్రామాన్ని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటిలోని చెత్తను ఇష్ట వద్దకు వచ్చే చెత్త ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. కార్యక్రమంలో సురేష్, జమ్మన్న, వెంకటన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్: మున్సిపాలిటీలోని వార్డుల్లో స్వచ్ఛతను పెంపొందించాలని అధికారులు కోరారు. ఈ సందర్భంగా చేతివృత్తిదారులను వారు అధికారులు గురువారం కలవడం జరిగింది. అదేవిధంగా గురుదేవ్ పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు నిలేష్, నరసింహ, శ్రీశైలం, వెంకట్రాములు, ఆంజనేయులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సామేల్, మద్దిలేటి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అలంపూర్ రూరల్: మండలంలోని లింగనవాయి, క్యాతూర్, భీమవరం, రేలంపాడు గ్రామాల్లో ఎంపీడీఓ పద్మావతి ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ పద్మ విద్యార్థులకు సూచించారు. వడ్డేపల్లి కేజీబీవీ, కళాశాలలో కమిషనర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జూనియర్ సహాయకులు వెంకటన్న, కృష్ణవర్ధన్‌నాయుడు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వైద్య శిబిరం

వడ్డేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డాక్టర్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



వడ్డేపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

గట్టు ఎంఈఓగా నల్లారెడ్డి

గట్టు: మండల ఎంఈఓగా నల్లారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్‌గా పనిచేస్తున్న నల్లారెడ్డి మండల నోడల్ అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నోడల్ అధికారులను ఎంఈఓలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో నల్లారెడ్డి ఎంఈఓగా పదోన్నతి పొందారు. ఎంపీడీఓ చెన్నయ్య సమక్షంలో మండల పరిషత్ కార్యాలయంలో నియామకపత్రం అందుకున్నారు.

కేటీదొడ్డి ఎంఈఓగా వెంకటేశ్వర్లు



కేటీదొడ్డి: మండల నోడల్ ఆఫీసర్ కొండాపురం జీహెచ్‌ఎం వెంకటేశ్వర్లుకు మండల ఎంఈఓగా బాధ్యతలు అప్పగించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణమోహన్ వెంకటేశ్వర్లుకు నియామక ఉత్తర్వులు అందించారు.

ఎంఈఓకు సన్మానం



అయిజ: నూతనంగా ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన రాములుదయాళ్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో పీఈటీలు ఎంఈఓను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మండలంలోని ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పీఈటీలు రఘు, సుబ్బన్న, సూర్య చంద్ర, శ్యాం ప్రసాద్, శివరాజ్, ప్రకాష్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

మానవపాడు: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ చంద్రకాంత్ హెచ్చరించారు. గురువారం మండలకేంద్రంలో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణించరాదని సూచించారు. రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు.

అభివృద్ధి పనుల తనిఖీ

శాంతినగర్: జిల్లాపరిషత్ నిధుల ద్వారా వడ్డేపల్లి మండలానికి మంజూరైన వివిధ అభివృద్ధి పనులను జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ గురువారం తనిఖీ చేశారు. వడ్డేపల్లి పీహెచ్‌సీ, శాంతినగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. పనులు నిలిచిపోవడంపై అధికారులను ఆరా తీశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని వైద్య సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. సీఈఓ వెంట ఎంపీడీఓ రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.



పీహెచ్‌సీ సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ కాంతమ్మ

'ఎక్సైజ్ సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలి'

వనపర్తి: జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభువినయ్ విధులకు హాజరు కావడం లేదని, ఇంటి వద్దనే ఉంటున్నా.. విధుల నిర్వహిస్తున్నట్టు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్నారని, విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఫిర్యాదు చేశారు. మూడు నెలలుగా ఆయన కార్యాలయానికి రావటం లేదని, బయోమెట్రిక్ హాజరు పరిశీలన చేయాలని కోరారు. కార్యాలయం హాజరు రిజిస్టర్‌ను ఇంటికి తెప్పించుకుని సంతకాలు చేసి వేతనం పొందుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్‌లోని ఆయా ప్రభుత్వ శాఖల అధికారుల హాజరుపై కలెక్టర్ దృష్టి సారించాలని రాచాల కలెక్టర్‌ను కోరారు. కల్లు లైసెన్స్ దారులను, వైన్‌షాప్ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ఈఎస్ తీరుమార్చుకోకుంటే.. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.



క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలి



కొంకలలో మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహ



కేటీదొడ్డిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ సురేష్

కేటీదొడ్డి: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని బాల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ అన్నారు. గురువారం మండలంలోని ఇర్కిచేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, బాల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. సఖి, షీ టీం అందిస్తున్న సేవలను తెలియజేస్తూ.. బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు, బాలలపై లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100, 108 ఫోన్ చేసి సమాచారం అందిస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ పద్మ, శివలీల, ఉపాధ్యాయులు రేఖ, హెచ్‌ఎం ఎలిషా, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

శాంతినగర్: బాలబాలికలను తల్లిదండ్రులు సమానంగా చూడాలని, బాల్య వివాహాలు నిర్మూలించాలని ఎంఈఓ నరసింహ అన్నారు. వడ్డేపల్లి మండలంలోని కొంకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంవీ ఫౌండేషన్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాల్యవివాహాల నిర్మూలన, బాలికల ఉన్నతవిద్య అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి, జీహెచ్‌ఎం లక్ష్మన్‌గౌడ్, ఎస్‌ఎంసీ సభ్యులు లక్ష్మీదేవి, నవీన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు విజయసారథి రెడ్డి, సీఆర్‌పీఎఫ్ మండల కన్వీనర్ సుదాకర్, గుండ్లగుడ్ల టీచర్లు పాల్గొన్నారు.

రాజోళి: అంతరాలు లేకుండా సమానత్వంతో కలిసి జీవించడం వల్లే సమ సమాజం ఏర్పాటవుతుందని ఎంవీ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని పెద్దతాండ్రపాడులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కులు పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ భగీరథరెడ్డి, ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి, ఎస్‌ఎంసీ సభ్యులు లక్ష్మీదేవి, నవీన్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, జీహెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, సీఆర్‌పీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.